SAMAYAM

www.epapersamayam.com APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక

www.epapersamayam.com APTEL/2006/18267

సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 | సంచిక : 210 | ఎడిటర్ : విక్రం కుమార్ | బుధవారం 09 ఏప్రిల్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5

# మీ వీసా రద్దు చేస్తున్నాం..

## అమెరికా నుంచి వెళ్లిపోండి

- విద్యార్థులపై తీవ్ర చర్యలకు ఒడిగడుతున్న ట్రంప్ సర్కారు
- ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం సహా వేర్వేరు కారణాలు
- ప్రశ్నార్థకంగా తెలుగు విద్యార్థుల భవిష్యత్తు

**సమయం న్యూస్, అమరావతి:** భవిష్యత్తుపై ఎంతో ఆశతో అమెరికాలో చదువుకోవడానికి వెళ్లిన భారతీయ విద్యార్థుల ఆశలను ట్రంప్ సర్కారు చిదిమేస్తోంది. ఏడాది, రెండేళ్ల కిందటి చిన్న చిన్న తప్పులను ఎత్తి చూపిస్తూ వీసాలు రద్దు చేస్తోంది. తక్షణం దేశం విడిచి వెళ్లాలంటోంది. స్వచ్ఛందంగా వెళ్లకపోతే బలవంతంగా పంపించాల్సి వస్తుందని హెచ్చరిస్తోంది. నార్త్ఈస్ట్రన్, హ్యాంప్‌షైర్, విస్కాన్సిన్ మాడిసన్ తదితర విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న పలువురు విద్యార్థులకు ఇలాంటి నోటీసులు అందాయి. ఇందులో

తరువాయి 2లో






# 57 పెండింగ్ సమస్యలను పరిష్కరించండి

- స్పీకర్, మంత్రులకు ఉద్యోగుల ఐకాస వినతిపత్రాలు అందజేత

**సమయం న్యూస్, హైదరాబాద్:** ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి 57 సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగుల ఐకాస దశల వారీ ఆందోళనల్లో భాగంగా మంగళవారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, పలువురు మంత్రులకు ఐకాస నేతలు వినతిపత్రాలు అందజేశారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, విప్ ఆది శ్రీనివాస్ తదితరులను కలిసి ఆయా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఐకాస ఛైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, ఇతర ప్రతినిధులు సదానందంగౌడ్, ముజీబ్, సత్యనారాయణ, కటకం రమేష్, శ్యామ్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, భాజపాల ఉమ్మడి సీఎం రేవంత్

- కంచ గచ్చిబౌలి భూముల వేలం వెనుక భారీ కుంభకోణం
- అందులో భాజపా ఎంపీ కూడా ఉన్నారు
- త్వరలో వివరాలు బయటపెడతా
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్




**సమయం న్యూస్, హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని, ముఖ్యమంత్రిని కాపాడుతున్నది కేంద్రంలో ఉన్న భాజపా

తరువాయి 2లో

## ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా జలహారతి కార్పొరేషన్

- ఉపాధ్యక్షుడిగా జలవనరులశాఖ మంత్రి
- వరద జలాల సద్వినియోగం కోసమే ఏర్పాటు
- రూ.5 కోట్ల పెట్టుబడి వాటా
- ప్రభుత్వ ఉత్తర్వులు



2లో



# రక్షణ సంబంధాలు బలోపేతం చేసుకుందాం

- భారత్-యూఏఈ అంగీకారం
- మోదీతో దుబాయ్ యువరాజు భేటీ

సమయం న్యూస్, దిల్లీ: తమ మధ్య రక్షణ సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని భారత్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మంగళవారం నిర్ణయించాయి. అదేవిధంగా సైనిక పరికరాలను సంయుక్తంగా అభివృద్ధి పరిచే అవకాశాలను అన్వేషించాలని అంగీకారానికి వచ్చాయి. ఈ మేరకు దుబాయ్

తరువాయి 2లో

# పవన్ కల్యాణ్ చిన్న కుమారుడికి ప్రమాదం

- సింగపూర్‌లోని సమ్మర్ క్యాంపులో అగ్ని ప్రమాదం
- ఓ బాలిక మృతి.. 20 మందికి గాయాలు
- మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు కాలిన గాయాలు
- సింగపూర్ బయల్దేరిన పవన్ కల్యాణ్
- త్వరగా కోలుకోవాలని ప్రధాని మోదీ సహా పలువురి ఆకాంక్ష

2లో



## రిజిస్ట్రేషన్లకు.. స్లాట్ బుకింగ్

- గంటల తరబడి నిరీక్షణకు తెర
- 22 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రేపటి నుంచి అమలు
- రెండేసి రిజిస్ట్రేషన్ల అడ్డుకట్టకు చట్టసవరణ
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



2లో



# వడగళ్లు.. అన్నదాతకు కడగండ్లు

- మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో వేల ఎకరాల్లో పంట నష్టం

సమయం న్యూస్, మహబూబాబాద్, మంగపేట: అకాల వర్షాలు అన్నదాతలకు కన్నీళ్లు మిగిల్చాయి. మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో సోమవారం రాత్రి ఉరుములు, ఈదురుగాలులతో వడగళ్లు పడ్డాయి. దీంతో వరి, మామిడి, బొప్పాయి రైతులకు తీవ్ర నష్టం కలిగింది. పలుచోట్ల చెట్లు, విద్యుత్తు స్తంభాలు నేలమట్టమయ్యాయి. రాకపోకలకు అంతరాయం కలిగింది. నివాసాలపై రేకులు ఎగిరిపోయాయి. మహబూబాబాద్ జిల్లాలో 8.6 సెం.మీ., ములుగు జిల్లాలో 6.7 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదైంది. మహబూబాబాద్ జిల్లాలో 12 మండలాల్లోని 38 గ్రామాల్లో 3,298 ఎకరాలు, ములుగు జిల్లాలో ఐదు మండలాల్లో 9,110 ఎకరాల్లోని వరి, మొక్కజొన్న, మామిడి, అరటి, బొప్పాయి, సపోటా పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయశాఖ ప్రాథమిక అంచనా వేసింది. అత్యధికంగా వరిపంట దెబ్బతింది. ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనూ పంట నష్టం వాటిల్లింది.

# వారికి ఉరే సరి

- అది తప్ప మరో ప్రత్యామ్నాయం లేదు
- నిందితులు దేశంపై యుద్ధం ప్రకటించారు..
- సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసే, అభద్రతా భావాన్ని సృష్టించే ప్రయత్నం చేశారు
- దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు
- ఐదుగురికి ఉరి ఖరారు చేసిన ధర్మాసనం



2లో

# మీ వీసా రద్దు చేస్తున్నాం.. అమెరికా నుంచి వెళ్లిపోండి

(మొదటిపేజీ తరువాయి)

తెలుగు విద్యార్థులూ ఉన్నారు. ఒక్క నార్త్ఈస్ట్రన్ విశ్వవిద్యాలయంలోనే 40 మందికి వీసా రద్దు నోటీసులు అందగా ఇందులో 18 మంది ప్రస్తుతం అక్కడ చదువుతున్నవారే. మరో 22 మంది చదువు పూర్తి చేశారు. వీసా రద్దవడంతో విద్యాభ్యాసానికి సంబంధించిన సెవీస్ (స్టూడెంట్ అండ్ ఎక్స్చేంజి విజిటర్) ప్రోగ్రాం రికార్డులు కూడా అందుబాటులో ఉండవని విద్యార్థులకు విశ్వవిద్యాలయాల నుంచి మెయిల్స్ వస్తున్నాయి. దీంతో తెలుగు రాష్ట్రాల విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఏం చేయాలి, ఎవరిని సంప్రదించాలో తెలియక తల్లడిల్లుతున్నారు. హమాస్ అనుకూల ఆందోళనల్లో పాల్గొన్నారంటూ అమెరికా ప్రభుత్వం గత నెలలోనూ కొందరిని పంపించేసింది.

*** వీసా రద్దయితే అక్రమంగా ఉంటున్నట్లే..**

అధిక వేగంతో వాహనాలు నడిపిన పలువురు విద్యార్థులకు వీసా రద్దు చేస్తూ ఇటీవల నోటీసులు అందాయి. సాధారణంగా ఈ తరహా నేరాలపై న్యాయస్థానంలో విచారణ జరుగుతుంది. అధికశాతం కేసులు కొట్టేస్తారు. అయితే కోర్టులో కేసులు నడుస్తున్న వారికి కూడా వీసా రద్దు చేస్తూ నోటీసులు ఇచ్చారు. వీసా రద్దయితే వీరు అక్రమంగా అమెరికాలో ఉంటున్నారనే లెక్కలోకి వస్తుంది. గతంలో ఇలాంటి చిన్న చిన్న నేరాల్లో ప్రమేయం ఉంటే ఇంతటి తీవ్ర చర్యలు ఉండేవి కావు. చదువుకోవడానికి, ఓపీటీపై పనిచేయడానికి, హెచ్1బీపై ఉద్యోగం చేయడానికి.. అంటే గడువు వరకు అమెరికాలో ఉండటానికి ఎలాంటి ఇబ్బందీ ఉండేది కాదు. ఇప్పుడు అమెరికాలో ఉండేందుకు వీలు లేకుండా ఏకంగా స్టేటస్ రద్దు చేసి బయటకు వెళ్లిపోవాలంటూ మెయిల్స్ పంపిస్తున్నారు.

*** సామాజిక మాధ్యమ ఖాతాలపైనా కన్ను**

విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాలపైనా అమెరికా ప్రభుత్వం కన్నేసింది. ప్రభుత్వానికి, ప్రభుత్వ విధానాలకు, అమెరికా సంస్కృతి సంప్రదాయాలకు వ్యతిరేకంగా ఎలాంటి పోస్టులు చేసిన చర్యలు తీసుకోవాలంటూ వర్తమానం పంపింది. స్నేహితులు, ఇతరులు పెట్టిన పోస్టుల్ని పరధ్యానంగా లైక్ చేసినా, ఫార్వర్డ్ చేసినా ఈ ప్రభావం తప్పదు. ఎఫ్1, ఎం1, జే1 కేటగిరీ వారికి ఇప్పటికే వీసా అందజేసినా, కొత్తగా ఇవ్వాలన్నా నిశితంగా పరిశీలిస్తున్నారు.

*** సలహాలకు ఇమ్మిగ్రేషన్ అటార్నీ..**

వీసా రద్దు చేసి, అమెరికా వదిలిపెట్టి వెళ్లాలంటూ వస్తున్న నోటీసులపై విద్యార్థులు ఇమ్మిగ్రేషన్ అటార్నీని సంప్రదించాలి. అక్కడి చట్టాలకు అనుగుణంగా వారు సలహాలు అందిస్తారు. తెలుగు సంఘాలను సంప్రదిస్తే సాయం పొందే వీలుంటుంది.

*** ఎవరికి నోటీసు లొస్తున్నాయి?**

ఎఫ్1 వీసాపై అమెరికాకు వెళ్లి చదువుకుంటున్న వారికి (సెమిస్టర్ మధ్యలో ఉన్నా)

ఓపీటీపై ఉద్యోగం చేస్తున్న వారికి

ఉద్యోగం చేస్తూ ఇటీవలే లాటరీలో హెచ్1బి దక్కిన వారికి

# వారికి ఉరే సరి

హైదరాబాద్: లోకం చూడకుండానే..అమ్మ కడుపులోనే ఊపిరి వదిలిన పసిగుడ్డుతోపాటు 18 మంది మరణించడం సహా 131 మంది తీవ్రగాయాల పాలయ్యేందుకు కారణమైన హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్లకు పాల్పడిన ఇండియన్ ముజాహిదీన్(ఐఎం) ఉగ్రవాదులకు ఉరి శిక్ష తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని హైకోర్టు తేల్చి చెప్పింది. శాంతి భద్రతలకు భంగం కలిగించడమే లక్ష్యంగా చేపట్టిన వ్యవస్థీకృత నేరంలో నిందితులు భాగస్వాములని పేర్కొంది. పునరావాసం, పరివర్తన తీసుకువచ్చే నేరాలకు ఇది అతీతమని తేల్చిచెప్పింది. నిస్సహాయులైన పురుషులు, స్త్రీలు, పిల్లలు అనే విచక్షణ లేకుండా.. సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేయడం, విచ్ఛిన్నం చేయడమే లక్ష్యంగా విచక్షణారహితంగా చంపడం తీవ్ర క్రూరత్వం పరిధిలోకి వస్తుందని మచ్చిసింగ్ కేసులో సుప్రీం కోర్టు తేల్చి చెప్పిందని గుర్తుచేసింది. నిందితుల సంస్కరణ, పునరావాసాలకు అవకాశం లేనపుడు యావజ్జీవ శిక్ష విధించడం వ్యర్థప్రయత్నమేనని పేర్కొంది. కోర్టు నియమించిన నిపుణులు, మానసిక వైద్యులు, రాష్ట్ర ప్రభుత్వ నివేదికలు సహా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని నిందితులకు సంస్కరణకు అవకాశం లేదని పేర్కొంది. కునాల్ మజుందార్ వర్సెస్ రాజస్థాన్ కేసులో కింది కోర్టు విధించిన మరణ శిక్ష ధ్రువీకరణలో హైకోర్టు పాత్ర స్పష్టంగా ఉందని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రాగద్వేషాలకు అతీతంగా కేసులోని అంశాల ఆధారంగానే నిర్ణయం వెలువరిస్తున్నామంది. పేలుళ్లకు కారకులైన ఇండియన్ ముజాహిదీన్ సంస్థకు చెందిన అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి (ఏ2), జియావుర్ రెహ్మాన్ అలియాస్ వకాస్ (ఏ3), మహ్మాద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ (ఏ4), మహమ్మద్ అహ్మాద్ సిద్దిబాప అలియాస్ యాసిన్ భత్కల్ (ఏ5), ఐజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండే (ఏ6)లకు ఎన్ఐఏ కోర్టు విధించిన మరణ శిక్షను హైకోర్టు ధ్రువీకరించింది. ఇందులో జోక్యం చేసుకోవడానికి నిందితులు సరైన కారణాలను చూపడంలో విఫలమయ్యారని పేర్కొంటూ.. నిందితులు దాఖలు చేసిన అప్పీళ్లను కొట్టివేస్తూ జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం మంగళవారం 357 పేజీల సుదీర్ఘ తీర్పు వెలువరించింది. నేరం తీవ్రత నేపథ్యంలో ఎన్ఐఏ చట్టం కింద దర్యాప్తునకు కేంద్రం ఆదేశాలు జారీ చేయడంలో తప్పులేదంది. అంతేగాకుండా ఎన్ఐఏ కోర్టు పరిధిపై నిందితులు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు, సుప్రీం కోర్టులు కూడా కొట్టివేశాయంది.

# పవన్ కల్యాణ్ చిన్న కుమారుడికి ప్రమాదం



సింగపూర్, అమరావతి, హైదరాబాద్: సింగపూర్‌లోని ఓ భవనంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కుమారుడు ఏడేళ్ల మార్క్ శంకర్ గాయపడ్డాడు. అతని కాళ్లు, చేతులకు కాలిన గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి దట్టమైన పొగ చేరినట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం బాలుడు ఆస్పత్రిలో కోలుకుంటున్నాడని,

అపాయమేమీ లేదని పేర్కొన్నారు.మూడంతస్తుల భవంతిలో జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో 15 మంది పిల్లలు సహా 20 మంది గాయపడ్డారు. వారిలో పదేళ్ల బాలిక మరణించినట్లు అధికారులు ప్రకటించారు. పవన్‌కల్యాణ్ మంగళవారం ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్నారు. అదే సమయంలో ప్రమాద సమాచారం తెలిసింది. ఆయన అధికారిక కార్యక్రమాలను ముగించుకొని, సాయంత్రానికి హైదరాబాద్ చేరుకున్నారు. అక్కడి నుంచి సింగపూర్ బయల్దేరి వెళ్లారు.

**వేగంగా స్పందించిన నిర్మాణ కార్మికులు**

సింగపూర్ సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ సమీపంలోని రివర్ వ్యాలీ రోడ్‌లో గల ఓ మూడంతస్తుల భవంతిలో ఈ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ భవనంలో కుకింగ్ స్కూలు, థియేటర్ల సముదాయం, చిన్నపిల్లలకు రోబోటిక్ సాంకేతికతను నేర్పే సంస్థ ఉన్నాయి. రెండు, మూడు అంతస్తుల్లోకి మంటలు వ్యాపించాయి. ఆ సమయంలో అక్కడ సమ్మర్ క్యాంపులో ఉన్న 15 మంది పిల్లలు సహా 20 మంది గాయపడ్డారు. వారిలో పదేళ్ల బాలిక మరణించినట్లు సింగపూర్ హోంమంత్రి షణ్ముగం ప్రకటించారు. ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కుమారుడు ఏడేళ్ల మార్క్ శంకర్ గాయపడినట్లు తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నట్లు సింగపూర్ పౌర భద్రతా దళం ఫేస్‌బుక్‌లో ప్రకటించింది. ప్రమాదానికి కారణాలు నిర్ధారణ కాలేదని, దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. మార్క్ శంకర్ కోలుకుంటున్నాడు: పవన్ కల్యాణ్

తన రెండో కుమారుడు మార్క్ శంకర్ ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు పవన్‌కల్యాణ్ తెలిపారు. చేయి, తొడపై కాలిన గాయాలతో పాటు ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లిందని వివరించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని తన నివాసం వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'గిరిజన ప్రాంతాల్లోని రోడ్ల నిర్మాణానికి సంబంధించిన 'అడవితల్లి బాట' కార్యక్రమంలో ఉండగా ఉదయం 8 గంటలకు మార్క్ శంకర్ వెళ్లిన వేసవి క్యాంపులో అగ్నిప్రమాదం జరిగిందని తెలిసింది. ముందు చిన్నపాటి ప్రమాదమనుకున్నా. ఈ స్థాయిలో ఉంటుందనుకోలేదు. మా కుమారుడు క్రమంగా కోలుకుంటున్నాడు. అతనికి బ్రాంకోస్కోపీ చేస్తున్నారు. పక్కనే కూర్చున్న ఓ బాబు శరీరంలో కొన్ని అవయవాలు కాలాయి. మరో పసిబిడ్డ చనిపోయింది. చాలా బాధ అనిపించింది. ఇది చాలా దురదృష్టకరమైన ఘటన. మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని వైద్యులు చెప్పారు' అని తెలిపారు

**ఇదేరోజు జరగడం యాదృచ్ఛికం**

'ఈ రోజు నా పెద్ద కుమారుడు అకీరానందన్ పుట్టిన రోజు. ఇదేరోజు రెండో కుమారుడికి ఇలా జరగడం యాదృచ్ఛికం. ప్రమాద విషయం తెలుసుకొని, ప్రధాని మోదీ ఫోన్ చేసి మార్క్ ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేయడంతోపాటు ధైర్యం చెప్పారు. అవసరమైన సహకారం అందించాలని సింగపూర్‌లోని భారత హైకమిషనరుకు దిశానిర్దేశం చేసినందుకు ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు. అరకులో ఉండగానే సీఎం చంద్రబాబు వాకబు చేశారు. ఆయనతో పాటు మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు. నా కుమారుడి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేసిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, భాజపా నేత లక్ష్మణ్, భారాస నేతలు కేటీఆర్, హరీశ్‌రావు తదితరులకు కృతజ్ఞతలు' అని పవన్ తెలిపారు.

# రక్షణ సంబంధాలు బలోపేతం చేసుకుందాం

(మొదటిపేజీ తరువాయి)

యువరాజు షేక్ హమ్దాన్ బిన్ మహ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వేర్వేరుగా వ్యూహాత్మక రంగాల్లో సహకారం లక్ష్యంగా నిర్వహించిన చర్చలు ఉపకరించాయి. ఈ క్రమంలో మక్తూమ్ భారత ప్రత్యేక పర్యటన ఇరు దేశాల మధ్య పటిష్ఠమైన ద్వైపాక్షిక భాగస్వామ్యానికి మార్గం ఏర్పరచిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆయన మంగళవారం మక్తూమ్‌తో సమావేశమయ్యారు. భారత్‌యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం పురోభివృద్ధికి దుబాయ్ కీలకపాత్ర పోషించిందని సామాజిక మాధ్యమ పోస్టులో మోదీ తెలిపారు. మక్తూమ్‌ను కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా దుబాయ్ యువరాజుతో విడిగా భేటీ అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్షణ రంగంలో గల్ఫ్ దేశంతో కలిసి పనిచేసేందుకు ఆత్రుతతో ఎదురుచూస్తున్నట్లు వెల్లడించారు. మధ్య ఆసియా ప్రాంతంలో శాంతి, శ్రేయస్సు కోసం కృషి చేసేందుకు భారత్, యూఏఈ కట్టుబడి ఉన్నాయన్నారు. రెండు రోజుల భారత పర్యటన కోసం అల్ మక్తూమ్ మంగళవారం ఉదయం దిల్లీ చేరుకున్నారు. ఇక్కడ కార్యక్రమాల అనంతరం ఆయన ముంబయిలో పర్యటించనున్నారు.

# ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా జలహారతి కార్పొరేషన్

అమరావతి: ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా, జలవనరుల శాఖ మంత్రి ఉపాధ్యక్షునిగా జలహారతి కార్పొరేషన్ ఏర్పాటయింది. వరద జలాల సద్వినియోగానికి దీన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎంటర్‌ప్రైజస్‌గా పేర్కొన్నారు. పోలవరం బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుతో పాటు ఇతర ప్రాజెక్టులు చేపట్టేందుకు దీన్ని ప్రత్యేక వాహక నౌక (ఎస్‌పీవీ)గా ఏర్పాటు చేశారు. ఈ మేరకు జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు. ఈ కార్పొరేషన్‌కు ఎండీ లేదా సీఈవోగా జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి/ ముఖ్య కార్యదర్శి/ కార్యదర్శి/ ప్రభుత్వం నియమించిన ఇతర అధికారి ఉంటారు. డైరెక్టర్లుగా ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి, జలవనరులశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ ఉంటారు. ఒక్కోటి రూ.10 విలువైనవి జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పేరున 49,99,993 షేర్లు, ఏడుగురు డైరక్టర్ల పేరున ఒక్కో షేరు మూలధన పెట్టుబడిగా పెట్టారు.

**పోలవరం - బనకచర్ల అనుసంధానమే ప్రధానంగా..**

గోదావరి వరద జలాలను పోలవరం ప్రాజెక్టు నుంచి శ్రీశైలం కుడి కాలువపై ఉన్న బనకచర్ల కాంప్లెక్సుకు తరలించాలనేది ప్రణాళిక. హైడ్రాలజీ అధ్యయనం ప్రకారం ఏటా గోదావరి నుంచి వరద జలాలు 90 నుంచి 120 రోజులపాటు సముద్రంలో కలిసిపోతున్నాయి. బొల్లాపల్లి వద్ద బ్యాలెన్సింగ్ జలాశయం ఏర్పాటు చేసి, ఈ వరద జలాలను అందులో నిల్వ చేసి రాష్ట్రంలోని కరవు ప్రాంతాలకు మళ్లించేలా పథకాన్ని రూపొందించారు. రాయలసీమలోని సింహభాగం పెన్నా పరీవాహకంలో ఉంది. వర్షాధారితమైన ఆ ప్రాంతానికి గోదావరి వరద జలాలు తీసుకువెళ్లడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. రాష్ట్రంలో 80 లక్షల మందికి తాగునీరు, 3 లక్షల హెక్టార్ల కొత్త ఆయకట్టు, 9.14 లక్షల హెక్టార్ల స్థిరీకరణకు ఈ అనుసంధానం ఉపకరిస్తుంది. ఎస్పీవీ ఏర్పాటుతో ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులు కార్పొరేషన్ ద్వారా సొంతంగా సమీకరించుకునే అవకాశం ఉంటుంది.

# భాజపాల ఉమ్మడి సీఎం రేవంత్

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వమేనని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అనేక స్కాములపై ఆధారాలు ఇచ్చినా కేంద్రం స్పందించడంలేదన్నారు. రేవంత్‌రెడ్డి.. కాంగ్రెస్, భాజపాల ఉమ్మడి ముఖ్యమంత్రి లెక్క ఉన్నారని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో మంగళవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ''రాష్ట్రంలో ఆర్‌ఆర్ ట్యాక్స్ అని స్వయంగా ప్రధాని మోదీనే ఆరోపించారు. కానీ విచారణ జరపరు. కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాష్ట్ర ప్రభుత్వం వేలం వేస్తుంటే భాజపా ఎందుకు అడ్డుకోవడం లేదు? హెచ్‌సీయూ భూముల వేలం వెనుక భారీ కుంభకోణం ఉంది. దీని వెనుక ఒక భాజపా ఎంపీ కూడా ఉన్నారు. వివరాలన్నీ త్వరలో బయటపెడతా'' అని పేర్కొన్నారు.

**మేము సారథ్యం వహించలేదు**

''హెచ్‌సీయూ భూముల విషయంలో విద్యార్థులు, ప్రజాసంఘాలు ఆందోళన చేపట్టాయి. వాటికి మేము సారథ్యం వహించలేదు. మద్దతుగా నిలిచాం. ఇక్కడి విద్యార్థులపై పోలీస్ కేసులను వెనక్కి తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నాం. అయితే ఇప్పటివరకూ జరిగిన నష్టానికి బాధ్యత ప్రభుత్వానిదే. వన్యప్రాణుల మరణాలకు కారణమైన వారిపై కేసులు నమోదు చేయాలి. మొత్తం కంచ గచ్చిబౌలి భూముల వేలాన్ని రద్దు చేసేవరకూ మా పోరాటం కొనసాగుతుంది'' అని కేటీఆర్ స్పష్టంచేశారు.

**అచ్ఛేదిన్ అంటే ఇదేనా?**

''ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్ ధరలు తగ్గుతుంటే.. మన కేంద్ర ప్రభుత్వం మాత్రమే గ్యాస్, పెట్రోల్ ధరలు పెంచింది. దీంతో సామాన్యుడి జీవితం అతలాకుతలమవుతోంది. మోదీ చెప్పిన అచ్ఛే దిన్ అంటే ఇదేనా? అమెరికా సుంకాలు, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలతో ప్రజల ఆర్థిక సంపద కరిగిపోతున్నా పట్టించుకోవడం లేదు. ఐటీ ఎగుమతులపై అమెరికా విధించిన సుంకాలు తెలంగాణకు తీవ్రంగా నష్టం చేకూర్చబోతున్నాయి'' అని పేర్కొన్నారు.

# రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్

హైదరాబాద్: దస్తావేజుల రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజలు registration.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా తమకు అనుకూలమైన తేదీ, సమయాన్ని ఎంపిక చేసుకుని రిజిస్ట్రేషన్‌కు రావచ్చని చెప్పారు. దీంతో సులువుగా, పారదర్శకంగా, అవినీతి రహితంగా మెరుగైన సేవలు అందుతాయన్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి రాష్ట్రంలోని 22 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఈ నూతన విధానం అందుబాటులోకి వస్తుందని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి నిరీక్షించే పనిలేకుండా 1015 నిమిషాల వ్యవధిలోనే ప్రక్రియ పూర్తయ్యేందుకు ఈ స్లాట్ విధానం దోహదం చేస్తుందని, త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని వివరించారు.

**ఒక్కో కార్యాలయంలో రోజుకు 48 స్లాట్లు**

సాధారణంగా ఒక్కో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రోజుకు 48 స్లాట్లను అందుబాటులో ఉంచుతారు. రద్దీ అధికంగా ఉండే కార్యాలయాల్లో అదనపు సబ్‌రిజిస్ట్రార్లను, సిబ్బందిని ఏర్పాటుచేస్తారు. ప్రయోగాత్మకంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్లు, అదనపు సిబ్బంది నియామకం చేపట్టారు. దీనివల్ల ఇక్కడ 144 స్లాట్లు అందుబాటులో ఉంటాయని మంత్రి తెలిపారు. అధిక రద్దీ, తక్కువ రద్దీ ఉన్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని అనుసంధానం చేసి పనిభారాన్ని సమానం చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ ప్రక్రియలో తొలుత రంగారెడ్డి జిల్లాలోని చంపాపేట, సరూర్‌నగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను విలీనం చేస్తున్నారు. అత్యవసర సందర్భాలు ఉన్నప్పుడు లేదా స్లాట్ బుక్ చేసుకోని వారు.. ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి 6గంటల మధ్య నేరుగా కార్యాలయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు. ఈ విధానంలో రోజుకు 5 లావాదేవీలకు అవకాశం కల్పిస్తారు.

**దస్తావేజుల రూపకల్పనకు మాడ్యూల్**

రిజిస్ట్రేషన్ చేయించుకునే వారు.. ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా దస్తావేజులను తయారు చేసుకోవడానికి వెబ్‌సైట్‌లో ఒక మాడ్యూల్‌ని ప్రవేశపెడుతున్నారు. తొలుత సేల్‌డీడ్ దస్తావేజుల కోసం ఈ సౌకర్యం అందుబాటులోకి తెస్తున్నారు. ఇది ఐచ్ఛికం మాత్రమే.

**ఆధార్ ఈ-సంతకంతో వేగం**

రిజిస్ట్రేషన్ సమయంలో దస్తావేజులపై క్రయవిక్రయదారులు, సాక్షులు, సబ్‌రిజిస్ట్రార్ సంతకాలు చేయాల్సి ఉండడంతో.. ఈ ప్రక్రియ అధిక సమయం తీసుకుంటోంది. దీనిని నివారించడానికి ఈ నెలాఖరులోగా ఆధార్ ఇసంతకం ప్రవేశపెడుతున్నారు.

**రెండేసి రిజిస్ట్రేషన్ల కట్టడికి చట్ట సవరణ**

ఎక్కడో ఒకచోట మా ఆస్తి డబుల్ రిజిస్ట్రేషన్ జరిగిందనే ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి. దీని నివారణకు.. ఈ చట్టంలోని సెక్షన్ 22కి సవరణ చేసి సెక్షన్ 22బిని తీసుకువస్తామని మంత్రి తెలిపారు.

**ప్రయోగాత్మక సేవలు ప్రారంభమయ్యేది ఇక్కడే..**

అజంపుర, చిక్కడపల్లి, కుత్బుల్లాపూర్, వల్లభ్‌నగర్, మేడ్చల్ (జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం ఆర్వో), శంషాబాద్, సరూర్‌నగర్, చంపాపేట, భువనగిరి, చౌటుప్పల్, సదాశివపేట, రామగుండం, కూసుమంచి, ఖమ్మం (ఆర్వో), మహబూబ్‌నగర్ (ఆర్వో), జగిత్యాల, నిర్మల్, వరంగల్ ఫోర్ట్, వరంగల్ రూరల్, కొత్తగూడెం, ఆర్మూర్, నాగర్‌కర్నూల్.

## నల్లకుంట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం



అంబర్ పేట,ఏప్రిల్ 8, సమయం న్యూస్: అంబర్ పేట నియోజకవర్గ శాసనసభ్యులు కాలేరు వెంకటేష్ అధ్యక్షతన నల్లకుంట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు మేడి ప్రసాద్ మాట్లాడుతూ రేపు 09042025 ఉదయం 10:00 గంటలకు శివం రోడ్ ధ్రువ హోటల్లో నిర్వహించే విస్తృతస్థాయి సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొనవల సిందిగా కోరారు.

## చిన్నారుల ఆరోగ్యమే ధ్యేయంగా ఉచిత గుండె ఆరోగ్య పరీక్షలు



గజ్వేల్, మార్చి 8: చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా ఉచిత గుండె ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని కొండపాక సత్యసాయి సంజీవని సెంటర్ ఫర్ చైల్డ్ హార్ట్ కేర్ అండ్ రీసెర్చ్ ట్రస్ట్ ఆఫీసర్ జగన్నాథ శర్మ తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో గజ్వేల్ లోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో 120 మంది విద్యార్థులకు ఉచిత గుండె వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపాక ట్రస్ట్ ఆఫీసర్ జగన్నాథ శర్మ మాట్లాడుతూ సత్యసాయి ట్రస్ట్ ద్వారా దేశంలో నాలుగు ప్రాంతాల్లో చిన్నారుల హృదయ ఆరోగ్య సంరక్షణ కోసం సేవలందిస్తున్నట్లు తెలిపారు. సరస్వతి విద్యాపీఠం సూచన మేరకు గజ్వేల్ సరస్వతి శిశు మందిర్ లో విద్యార్థులకు గుండె వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. తమ ట్రస్టు ద్వారా ఇప్పటివరకు 30 వేల మంది చిన్నారులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి గుండె ఆపరేషన్లు చేసినట్లు తెలిపారు. చిన్నారులకు గుండె వైద్య పరీక్షలు ఆపరేషన్లు అవసరమైతే తమ ట్రస్ట్ ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సరస్వతి విద్యాపీఠం జిల్లా కార్యదర్శి సాంబశివరావు, ట్రస్టు నిర్వాహకులు విశ్వనాథ్ డాక్టర్ గణేష్ నర్సింగ్ సిబ్బంది, పాఠశాల ప్రధానాచార్యులు హరిని, ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.




## పూలే విగ్రహ సాధన దీక్ష లో ఎమ్మెల్సీ కవిత

అంబర్ పేట, ఏప్రిల్ 8, సమయం న్యూస్: ఇందిరా పార్క్ దగ్గర ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టిన పూలే విగ్రహ సాధన దీక్ష కార్యక్రమానికి అంబర్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్ పాల్గొని కల్వకుంట్ల కవిత ను కలిసి అసెంబ్లీలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు కోసం చేస్తున్న దీక్ష కు తన మద్దత్తు తెలిపారు. కార్యక్రమానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, లింగా రావు, రామా రావు యాదవ్, ఆకుల మల్లేష్, భవాని, బొట్టు మహేష్ గౌడ్, నరేంద్ర ముదిరాజ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ పరిరక్షణ, మహిళ సాధికారతలో దేశానికి స్ఫూర్తిగా నిలిచిన రాణి అహిల్యా భాయి

* యువతకు సంస్కారం నేర్పితేనే ప్రయోజకులవుతారు
* కుల భావన వీడి జాతీయ భావాన్ని అలవర్చుకోవాలి
* మహిళలు తలుచుకుంటే సాధించినది ఏదీ లేదు
* గజ్వేల్ లో అహిల్యాబాయి విగ్రహావిష్కరణ చేసిన స్వామి సిద్దేశ్వరానందగిరి




గజ్వేల్,, మార్చి 8: హిందూ ధర్మ పరిరక్షణ మహిళా సాధికారతలో రాణి అహిల్యాబాయ్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని బద్దీపూర్ దత్తాత్రేయ ఆశ్రమానికి చెందిన మహామండలేశ్వరులు సిద్దేశ్వరానందగిరి స్వామి అన్నారు. తెలంగాణలోనే మొట్టమొదటిదిగా గజ్వేల్ పట్టణంలో సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాణి అహిల్యాబాయి హోల్కర్ కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామీ సిద్దేశ్వరానందగిరి మాట్లాడుతూ ఇంటి గడప వరకే కులాచారం అని, గడప దాటితే అందరూ హిందువులుగా నడుచుకోవాలన్నారు. చిన్నారులకు యువతకు విద్యతోపాటు సంస్కారాన్ని నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. సంస్కారం అలవాడిన వారే భవిష్యత్తులో అభివృద్ధి చెందడంతో పాటు దేశాన్ని బాగుపరుస్తారన్నారు. సామాజిక సమరసతావేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు టీవీ సీరియల్స్ ని చూడడం మాని పిల్లలకు సంస్కారాన్ని నేర్పించాలని చెప్పారు. దేవుళ్లకు సేవలు అందించడానికి కులచారాలు ఏర్పడ్డాయి కానీ కుల భావనతో ప్రజలు దూరంగా మసలడానికి కాదన్నారు. అన్ని కులాల ప్రజలు ఒక్కటే అన్న భావన అందరిలో ఉండాలని అప్పుడే దేశం బాగుపడుతుందన్నారు. మహిళలకు సమాజాన్ని దేశాన్ని మార్చే శక్తి ఉందని, ఈ విషయాన్ని గుర్తించి ఆ దారిలో ముందుకు సాగాలని మహిళలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలోనే తెలంగాణలో మొట్టమొదటి అహిల్యాబాయి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, మాత అహిల్యాబాయిని పూజించుకోవాల్సిన అవసరం ఎంత ఉందన్నారు. దేశంలోని ప్రధాన ఆలయాలైన కాశి విశ్వనాథుడు సోమనాథ్ మందిరం తదితర వందకు పైగా దేవాలయాలను పునర్నించడంతోపాటు ధర్మశాల ను స్నాన ఘట్టాలను నిర్మించారన్నారు. రైతుల కార్మికుల ఆదాయాన్ని పెంచే సంస్కరణలు చేయడంతో పాటు సామాన్య కుటుంబంలో జన్మించి స్వయం ప్రతిభతో ఇండోర్ మహారాణిగా ఎదిగిందని గుర్తు చేశారు. ఇటు మహిళా సాధికారతో పాటు హిందూ ధర్మ సంస్కృతిని కాపాడుతూ ప్రజల్లో పాలకుల్లో జాతీయ భావన నెలకొల్పిన ధీరవనిత అహిల్యాబాయి అన్నారు. మహిళలు మాత అహల్యబాయిని ఆదర్శంగా తీసుకుని చిన్నారుల్లో సంస్కృతి సంస్కారాలను పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక ప్రతినిధులు, మహంకాళి ఆలయ కమిటీ అధ్యక్షులు కాల్వ శ్రీధర్ రావు, వేద పండితులు రాజశేఖర్ శర్మ ,నంద బాల శర్మ, అన్ని కులసంఘాల ప్రతినిధులు, హిందువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## పేదల కడుపు నింపి, కష్టం రాకుండా చూసుకోవడమే ప్రజాపాలన ధ్యేయం

* రేషన్ సన్న బియ్యం సహపంక్తి భోజనంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి

గజ్వేల్, మార్చి 8: పేదల కడుపు నింపి, కష్టం రాకుండా చూసుకోవడమే ప్రజాపాలన గేయమని డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి అన్నారు. గజ్వేల్ లో మంగళవారం మాజి వార్డుమెంబర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు రేషన్ సన్న బియ్యంతో ఏర్పాటుచేసిన సహపంక్తి భోజనాన్ని నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆరగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సం పన్నులకు సామాన్యులకు ఒకే రకమైన భోజనం అందించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి గారు రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారన్నారు. ప్రభుత్వం అమలు పరు స్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన వారికి అందే విధంగా అధికారులు చర్యలు తీసు కోవాలని కోరారు. ప్రజా పాలన, సంక్షేమం, రైతు సంక్షేమంతో, పాటు రాజీవ్ యువ వికాసం ఇంకా ఇతర పథకాలతో ప్రజా పాలన ప్రజల వద్దకు చేరువ అయ్యేవిధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మొనగారి రాజు, సుఖెందర్ రెడ్డి ,గుంటుకు ఆంజనేయులు , మల్లేశం ,మహెష్ బిక్షపతి, వూడెం సారిక శ్రీనివాస్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్ ,సమీర్ ,జంగంరమేష్ గౌడ్, శివారెడ్డి,గాడిపల్లి శ్రీ ను , జాలిగా

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు వరం



దౌల్తాబాద్.ఎప్రిల్ 08 : సంగిలో రైతులు వారి సాగుచేసిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించేందుకు దౌల్తాబాద్ సొసైటీ ద్వారా దొమ్మాటలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సహకార సంఘం కార్యదర్శి మల్లేశం. గ్రామ మాజీ సర్పంచ్ పూజిత వెంకటరెడ్డి. సహకార సంఘం డైరెక్టర్ పంజాల మల్లేశం గౌడ్. తదితరు కలిసి తరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పరిధాన్యాన్ని నేరుగా ఐకెపి కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధర పొందాలని వారు పేర్కొన్నారు. దళాలను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం గ్రామ గ్రామాన ఐకెపి సెంటర్ల ద్వారా కోనుగొలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని వారు గుర్తు చేశారు. మొదటి దశ వేసిన వది కోతలు కోతదశకు వచ్చేయని రైతులు వెంటనే కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. సన్నరకం వడ్లకు ప్రభుత్వం రూ 500 బోనస్ ఇస్తుందని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు షబ్బీర్. కనుకయ్య. స్వామి. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి కాసిం. బొర్రోళ్ళ స్వామి. ఈరన్న గారి శంకర్. రాజు. రాములు. శ్రీనివాస్ రెడ్డి. నర్రా ఎల్లయ్య. గొల్ల మహేష్. కరుణాకర్. మల్లేశం. బుధయ్య. తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం



గజ్వేల్,మార్చి 8: పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని మంగళవారం గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి శివలింగు కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేదల నడ్డి విరిగేలా చేస్తుందన్నారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలు తగ్గించడంతోపాటు నిత్యవసర సరుకుల ధరలు తగ్గేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ కింది పోచయ్య, కానుగుల రమణాకర్, బొడ్ల సాయికుమార్ బిక్షపతి, ఎల్లం కనకయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోదీ జీ.. ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు ఒక్కటే మిగిలాయా ?

* వీటిని సైతం విడిచి పెట్టరా..?
* పెంచిన వంట గ్యాస్ ధరలను
* ఉపసంహరించుకోవాలి..
* పేదలపై పెను భారం మోపవద్దు..
* దోపిడీ, మోసానికి కేరాఫ్ మోదీ ప్రభుత్వం..
* కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



కరీంనగర్, ఏప్రిల్ 8, సమయం న్యూస్ : కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ. 50 మేర పెంచడంతో సామాన్య ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని, తక్షణమే పెంచిన ధరను ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు. దోపిడీ, మోసానికి మోదీ ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్నదని, చివరకు గ్యాస్ సిలిండర్లను సైతం విడిచిపెట్టడం లేదని మండి పడ్డారు. మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరను పెంచడం వల్ల పేద కుటుంబాలకు మరింత నష్టం కలుగుతుందన్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని తాకుతున్న సమయంలో, కొత్తగా గ్యాస్ ధరల పెంపు సామాన్యుడి జీవన వ్యయాన్ని మరింత పెంచి, వారి రోజు వారీ జీవితాన్ని అతలాకుతలం చేస్తాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం గతంలో ఉజ్వల యోజన ద్వారా పేదలకు సబ్సిడీతో కూడిన గ్యాస్ సిలిండర్లను అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఈ ధరల పెంపు ఆ హామీలను గాలికి వదిలేసినట్లుగా కనిపిస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోక పోవడం దారుణమని, వంట గ్యాస్ ధర పెంచడం వల్ల గృహిణులు, చిరు వ్యాపారులు, రైతులపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన ధరల నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. మోదీ జీ.. ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు ఒక్కటే మిగిలాయా ? అని మండిపడ్డారు ఈసారి ద్రవ్యోల్బణం కొరడా దెబ్బ పేద మహిళల పొదుపు పైనా పడిందనీ, దోపిడీ, మోసం అనే పదాలకు మోదీ ప్రభుత్వం పర్యాయ పదంగా మారిందని రాజేందర్ రావు ధ్వజమెత్తారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినా పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించకపోవడం దారుణమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో పేద, మధ్య తరగతి కుటుంబాల జీవనం దుర్భరంగా మారిందని రాజేందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. 11 ఏళ్ల మోడీ సర్కార్ హయంలో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచములు ధరలు తగ్గినప్పుడల్లా ఎక్సైజ్ సుంకాన్నీ పెంచుకుంటూ పోతున్నారని విమర్శించారు. దీంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాజేందర్ రావు పేర్కొన్నారు. తరచూ పెట్రోలు, డీజిల్ వంటగ్యాస్ ధరలు పెంచుకుంటూ పోతున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలే గట్టి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## సంపాదకీయం

# అప్పులతో ఎంతకాలమీ పాలన !

ఉచిత పథకాలతో ఆర్థిక పరిస్థితి ఎలా దెబ్బతిందో చూస్తున్న మనం..ఇంకా అలాంటి వాటి కోసం కక్కుర్తి పడుతున్న రాజకీయనేతల కారణంగా అభివృద్ధి కుంటుపడుతోంది. ఇకపోతే ప్రతిదానికి కేంద్రాన్ని దేబురించే పరిస్థితి పోవాలి. ఆదాయం ఉన్నమేరకు ప్రణాళికలు ఉండాలి. అప్పులు చేసి, ఉచిత పథకాలను కొనసాగించే దౌర్భాగ్యం సరికాదు. సొంతంగా రాష్ట్రాలను అభివృద్ధి చేసి, ఆదాయాలను సంపాదించి పెట్టేలా చేయాలి. ఉమ్మడి ఎపి నుంచి విడివడ్డ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఇప్పుడు ఆర్థికంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. లక్షల కోట్లు అప్పులు చేసినా ప్రజల సమస్యలు తీరలేదు. అయినా పాలకుల్లో మార్పు కానరావడం లేదు. ఉచిత పథకాలు వద్దని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు పదేపదే హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా పాలకులు పట్టించు కోవడం లేదు. కిలో రూపాయికే సన్నబియ్యం గురించి తెలంగాణ కాంగ్రెస్ పాలకులు గొప్పలు చెబుతున్నారు. ఎప్పుడో 40 ఏళ్ల క్రితం నాటి సిఎం ఎన్టీఆర్ ప్రవేశ కిలో రెండురూపాయల బియ్యం పథకాన్ని ఓటుబ్యాంక్ రాజకీయాలకు ఉపయోగించు కుంటున్నారు. దీంట్లో జరుగుతున్న దుబారా పట్టించుకోవడం లేదు. అభివృద్ధిచేయడం ద్వారా సంపద సృష్టించి ప్రజలను స్వయం సమృద్ధిగా బతికేలా చేయాల్సిన నేతలు ప్రభుత్వ ఖాజానాను కొల్లగొట్టి దోచిపెడుతున్నారు. డబ్బుల పందేరం వల్ల అభివృద్ధి ఆగిపోయి..రాష్ట్రం దివాళా తీస్తున్నా పట్టించుకోని నేతల కారణంగా అన్ని రంగాల్లో వైఫల్యాలను చూస్తున్నాం. ప్రజలకు మేలు చేసే పనులు చేసి ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలవాల్సిన నేతలు పథకాల పేరుతో ప్రజలను ఓటు బ్యాంకుగా తయారు చేసుకుంటున్నారు. ఈ పందేరం అభివృద్ధి పనులపై ఖర్చు పెట్టి ఉంటే ఆయా రంగాలు పురోగగమించేవి. కనీస మౌళిక వసతులు సాగు, తాగునీరు. రోడ్లు, డ్రైనేజీలు, స్కూళ్లు, ఆస్పత్రులపై ఖర్చు పెట్టడం లేదు. వీటికి కేటాయింపులు కూడా తక్కువే. కేవలం పెన్షన్లు, ఉచితబియ్యం ఇవే ఇప్పుడు ప్రధాన ఎజెండాగా అమలవుతున్నాయి. జగన్ హయాంలో బటన్ నొక్కుడుతో రాష్ట్ర ఖజానాను దివాళా తీయించారు. విశాఖలో ఆకశ హర్మ్యాల లాంటి భవంతులను కట్టుకున్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కూడా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులకు డబ్బులు వృధా చేశారు. అప్పనంగా డబ్బులు వెనకేసుకున్నారని ఆరోపిస్తున్న ప్రస్తుత పాలకులు వీటిపై నిజాయితీగా విచారణ జరిపించి, శిక్ష పడేలా చేయలేక పోతున్నారు. పారిశ్రామిక అభివృద్ధి చేసివుంటే కనీసం నిరుద్యోగం తీరేది. ఉత్పాదక రంగం అభివృద్ధి చెందేది. తన ఓటు బ్యాంకు కోసం పాలకులు రాష్ట్రాలను అప్పుల కుప్పగా చేస్తున్న తీరు దారుణం కాక మరోటికాదు. ఎన్ని కుటుంబాలకు నగదు బదిలీ చేశామన్నది కాదు. ఎంతగా అభివృద్ధి సాధించామన్న లెక్కలు తీయాలి. ఇకపోతే పరిశ్రమలకు ప్రాణాధానం విద్యుత్. వేసవి వచ్చే వరకు ఎంత వినియోగం ఉంటుందో లెక్కలు వేయలేక పోతున్నారు. అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి పెంచుకోవడం లేదా..ఉత్పత్తి ఉన్న ప్రాంతాల నుంచి కొనుగోలు చేయడం లాంటి దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం అసమర్థతకు నిదర్శనం. నిజానికి విద్యుత్ ఉంటేనే అడుగు ముందుకు పడే రోజుల్లో ఉత్పత్తిపై వ్యూహం లేకపోవడం దారుణం. కరెంట్ పై ఖర్చు అన్నది ఉత్పత్తికి, ఉపాధికి బాట వేస్తుందని గుర్తించడం లేదు. కేంద్రంలోని మోడీ కూడా దీనిని పట్టించు కోవడం లేదు. ఇప్పటికే పెంచిన విద్యుత్ ఛార్జీలతో కరెంట్ బిల్లులు ప్రజలకు వాతలు పెడుతున్నాయి. భారీగా పెరిగిన చార్జ్జీలతో గృహ వినియోగదారులకు షాక్ తగులుతోంది. ఇకపోతే బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారంఏటేటా తగ్గుతోంది. ఏ పంటపండిరచినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లులను దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాల్సిఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండిరచినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది. ప్రతిదానికి కేంద్రంపై చేయిసాచకుండా సొంతంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఆదాయం ఉన్న మేరకు ప్రణాళికలు ఉండాలి. అంతే తప్ప రాజకీయాల కోసం పాలన చేయడం సరికాదు.

# భారతదేశం బ్లూ జోన్‌గా మారగలదా?

* **సంప్రదాయ జీవన శైలికి తిరిగి మలుపు తిప్పాలి**
* **ఆరోగ్యభద్రతకు పునాదులు వేసే సమయం వచ్చింది**




"ఆరోగ్యమే మహాభాగ్యం" అనే సూక్తి మన భారతీయ సంప్రదాయ జీవన శైలికి మూలం. ఇది కేవలం మాట కాదు, నాటి జీవన విధానం యొక్క సారాంశం. నాడు మన దేశంలో ఆరోగ్యం అనేది భౌతికంగా మాత్రమే కాక మానసిక, సామాజిక, ఆధ్యాత్మికంగా కూడా సమగ్రంగా పరిగణించబడేది. వ్యవసాయ సమాజంగా భారతదేశం రూపుదిద్దుకున్న క్షణం నుండి మన వంటలలో ప్రకృతితో నిత్య సంబంధం ఉండేది. కాలానుగుణంగా మారే ఆహార అలవాట్లు, రుతువుల ప్రకారం తీసుకునే పదార్థాలు, ఇవన్నీ ఆరోగ్యాన్ని బలపరిచే ప్రణాళికగా ఉండేవి. ఉగాది పచ్చడి, రాగి ముద్ద, కొబ్బరి చెటుకలు, తాగుబడిగా పెరుగు, నెయ్యి ఇవి మునుపటి తరాల ఆరోగ్యానికి మూలాలు. బియ్యం, గోధుమ, జొన్న, రాగి, సజ్జలు వంటి సిరిధాన్యాలు వాడకం నిత్యకర్మలతో ముడిపడి ఉండేది. ప్రతీ వంటకానికి ఒక చరిత్ర ఉండేది, ప్రతీ భోజనానికి ఒక శాస్త్రం ఉండేది. అయితే, 21వ శతాబ్దంలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి ప్రభావంతో మన ఆహారపు అలవాట్లు, జీవనశైలి పూర్తిగా మారిపోయాయి. ఒకప్పుడు సంప్రదాయమైన భారతీయ ఆహారం ఆరోగ్యాన్ని పరిరక్షించే విధంగా ఉండగా, నేడు ప్రాసెస్డ్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, అధిక మాంసాహారం వంటి అంశాలు ప్రధాన స్థానాన్ని ఆక్రమించాయి. దీనివల్ల మనదేశంలో జీవనశైలి సంబంధిత వ్యాధుల బారినపడటంతోపాటు , ఆధునికత పేరు చెప్పుకుంటూ మనం ఆ మూలాలు కోల్పోతున్నాం.




ప్రస్తుతం ప్రపంచ ఆరోగ్య రంగాన్ని ఆకర్షిస్తున్న మాట "బ్లూ జోన్" ఇప్పుడు మన దేశానికి కూడా మార్గదర్శకంగా మారుతున్నది. బ్లూ జోన్లు అనేవి ప్రపంచంలో ఉన్న కొన్ని ప్రాంతాలు. జపాన్లో ఒకినావా, ఇటలీలో సార్డినియా, గ్రీస్లో ఇకారియా, కోస్టారికాలో నికోయా, అమెరికాలో లొమా లిండా "బ్లూ జోన్లుగా" గుర్తించబడ్డాయి. ఈ ప్రాంతాలలో జీవించే ప్రజలు సాధారణంగా 90 నుండి 100 ఏళ్లు ఆరోగ్యంగా, శక్తివంతంగా జీవిస్తున్నారు. వీటిలో నివసించే ప్రజలు ఎక్కువ ఆయుర్దాయం కలిగి ఉండటమే కాకుండా, ఆరోగ్యంగా, మనోధైర్యంగా, సామాజికంగా కలిసిమెలిసి జీవిస్తూ ఉన్నారు. బ్లూ జోన్లలో వృద్ధులు వయస్సు 90 దాటిన తర్వాత కూడా యాక్టివ్గా ఉండగలుగుతున్న కారణం వారి జీవన విధానం, ఆహారపు అలవాట్లు, మానసిక స్థితి. అతి తక్కువ ఒత్తిడి, సాధారణమైన, స్వచ్ఛమైన ఆహారం, సమాజంతో అనుబంధం, శారీరక శ్రమ, ప్రకృతితో అనుసంధానం, ఇవే వారు ఆరోగ్యంగా జీవించడానికి మూల సూత్రాలు. ఈ సూత్రాలన్నీ మన సంప్రదాయ భారతీయ జీవన విధానంలోనూ ఒకప్పుడు ప్రత్యక్షంగా కనిపించేవి. మన భారతదేశం కూడా ఒకప్పుడు బ్లూ జోన్లే. మన పూర్వీకులు వ్యాయామాన్ని జీవన విధానంగా పెట్టుకుని వారు ప్రతి రోజు వ్యవసాయ పనులు, కూలిపనులు, నడక, చెరువుల దగ్గర పనిచేయడం ఇవన్నీ వారి రోజువారీ జీవితానికి వ్యాయామా భాగం. నేటి కాలంలో వాటి స్థానాన్ని గంటల తరబడి కూర్చునే జీవితం, స్మార్ట్ఫోన్, స్క్రీన్ టైమ్ ఆక్రమించాయి. ఫలితంగా నేడు యువతలో అధిక బరువు, ఊబకాయం, మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు అధికమవుతున్నాయి. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే ప్రకారం, 2023 నాటికి 18 నుండి 35 ఏళ్ల వయసున్న 28% మంది యువత ఊబకాయం మరియు మధుమేహం సమస్యతో బాధపడుతున్నారు. మరి, ఇది కేవలం ఆరోగ్యమే కాదు, జీవిత నాణ్యతను ప్రభావితం చేసే ముప్పు ఉంది. మన భారతీయ సంస్కృతిని పరిశీలిస్తే, ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన ఆరోగ్యవంతమైన జీవన శైలి మనకే చెందింది. ప్రాచీన ఋషులు, వేద పాఠశాలల వారు "ఆహారమే ఔషధం" అని బోధించేవారు. ఆయుర్వేదం ప్రకారం, ప్రతి ఆహార పదార్థానికి శరీరానికి తగిన రసగుణ విర్యవిపాక లక్షణాలు ఉంటాయి. ఇది ఒక ఆధ్యాత్మిక వైద్యం కాదు శాస్త్రీయ ఆరోగ్య విధానం. పూర్వీకులు ఆహారాన్ని కాలం, వాతావరణం, వయస్సు, శరీర స్వభావాన్ని బట్టి తీసుకునేవారు మన దేశ భౌగోళిక వైవిధ్యం ప్రకారం పండే ధాన్యాలు, కూరగాయలు, పండ్లు - ఇవన్నీ స్థానికంగా లభ్యమయ్యేవి. జొన్న, బాజరా, రాగి, సజ్జ, కోర్రా వంటి సిరిధాన్యాల వాడకం, పప్పులు, ఆకుకూరలు, వేప మల్లు వంటి ఔషధగుణాలున్న పదార్థాల వినియోగం మన ఆహారంలో నిత్యమై ఉండేది. కానీ, ప్రస్తుత ఉరుకుల పరుగుల డిజిటల్ ప్రపంచంలో నేటి తరం సాంప్రదాయ వంటింటి సంపదను విస్మరిస్తోంది. ప్రాసెస్డ్ ఫుడ్, ప్యాకేట్డ్ బిస్కెట్లు, జంక్ ఫుడ్ వంటివి సాంప్రదాయ వంటింటి స్థానాన్ని ఆక్రమించాయి. ఈ మార్పుకి ప్రధాన కారణం ఆధునిక జీవన విధానం, టైమ్ మేనేజ్మెంట్ లోపం, వంటపై ఆసక్తి లేకపోవడం, మరియు సాంకేతికత ఆధారిత జీవితమే. స్విగ్గీ, జొమాటో వంటి ఆన్లైన్ ఫుడ్ డెలివరీ యాప్లు మానవ సంస్కృతిని ప్రభావితం చేస్తున్నాయి. ఒక్క 2023లోనే, ఇండియాలో ఆన్లైన్ ఫుడ్ ఆర్డర్స్ విలువ రూ.1.7 లక్షల కోట్లుకి చేరింది. రోజుకు సగటున 55 లక్షల ఆన్లైన్ ఫుడ్ ఆర్డర్లు నమోదవుతున్నాయి. కానీ, దీనివల్ల వచ్చిన మానవీయ నష్టాలు ఏమిటంటే? తల్లులు వంటలో ఉంచే ప్రేమ, కుటుంబ సభ్యులతో భోజనం చేసే అనుబంధం, ఆరోగ్యంతో కూడిన ఆహారం అన్నీ నశించిపోయాయి. దీని వల్ల ఆహారం వృథా కూడా అమాంతం పెరిగింది. ఆహార మరియు వ్యవసాయ సంస్థ నివేదిక ప్రకారం భారత్లో ప్రతి సంవత్సరం దాదాపు 6.7 కోట్ల టన్నుల ఆహారం వృథా అవుతోంది. ఇది ఆకలితో ఉండే కోట్లాది మంది మనుషుల కోసం ఆహారం కాకుండా, చెత్తకుప్పగా మారిపోతోంది.

భారతదేశం విస్తారమైన భౌగోళిక పరిధి, సంస్కృతుల మిశ్రమం, ఆహార ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పుల కారణంగా మల్లి బ్లూ జోన్ గా మారడానికి గొప్ప అవకాశాలు ఉన్నాయి. మన సంప్రదాయ ఆహారం, ఐదు రుచులు కలిగి ఉన్న ప్రయోజనాలతో నిండి ఉంటుంది. మన దేశంలో సిరిధాన్యాలు, సహజమైన తేనె, జీర్ణాశయానికి దోహదపడే పప్పులు, విటమిన్లకు మంచి మూలంగా కూరగాయలు, పండ్లు ఇవన్నీ ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి ఎంతో ప్రాముఖ్యం కలిగివున్నాయి. కానీ ఆధునిక జీవనశైలి, జంక్ ఫుడ్ పరిమాణం, ప్రాసెస్డ్ ఫుడ్ పట్ల ఆసక్తి పెరగడం, మానసిక ఒత్తిడి పెరుగుతూ మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి.

భారతదేశం బ్లూ జోన్గా మారా లంటే, మన సంప్రదాయ ఆహార అలవాట్లను తిరిగి పొందాల్సినఅవసరం ఉంది. పోషకాహారం మన ఆరోగ్యాన్ని మెరుగుపర్చగలదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం, భారతదేశంలో 77 మిలియన్ మంది డయాబెటిస్తో బాధపడుతున్నారు. ఈ పరిస్థితిని మార్చడం కొరకు మనం తమ ఆహార అలవాట్లను మెరుగుపరచుకోవాలి. బ్లూ జోన్ల ప్రజల మాదిరిగా, మన దేశంలో కూడా కుటుంబాల మధ్య బంధాలు, శారీరక కృషి, మానసిక ప్రశాంతత కోసం యోగా, ధ్యానం వంటి చర్యలను ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంచుకోవచ్చు. మానసిక ఆరోగ్య పరంగా కూడా బ్లూ జోన్ల ప్రజలు ముందంజలో ఉన్నారు. సమాజంతో అనుబంధం, కుటుంబ విలువలపై నమ్మకం, ధ్యానం, ప్రార్థన, ధార్మిక జీవన విధానం ఇవన్నీ వారి మానసిక స్థైర్యానికి బలం. కానీ, నేటి భారతీయ సమాజంలో కాలానుగుణంగా వచ్చిన మార్పుల వల్ల ఉమ్మడి కుటుంబాలు విచ్చిన్నమై చిన్న న్యూక్లీర్ కుటుంబాలుగా జీవించడం, కుటుంబసంబంధాలు మరుగునపడి యువతను పిల్లలను వంటరితనంలోకి నెట్టడంతోపాటు డిప్రెషన్లకు కారణమవుతున్నాయి. దేశంలో పెద్ద పెద్ద మెట్రో నగరాలలో 2023 నాటికి 30% మంది యువత మానసిక ఒత్తిడితో బాధపడుతున్నారని నివేదికలు చెపుతున్నాయి. ఇది ఆత్మహత్యల రేటును కూడా పెంచుతోంది. ఈ నష్టాలను పునఃశ్చింతించాల్సిన అవసరం ఉంది, విద్యా సంస్థల నుంచి మొదలుకుని, ప్రభుత్వ విధానాలు వరకు ఈ మార్పుకు బాట వేయాలి. సిరిధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించే విధానాలు, ప్రాసెస్డ్ ఫుడ్పై పన్నులు, వంట నేర్పే శిక్షణా శిబిరాలు, సాంప్రదాయ వంటలపై అవగాహన కార్యక్రమాలు మొదలుకావాలి. అంతేకాదు, కుటుంబ విలువలను పునరుజ్జీవితం చేయాలి. ప్రతి ఇంట్లో పెద్దలు పిల్లలకు వంట నేర్పించాలి. ఆహారం మీద ప్రేమ, ఆరోగ్యాన్ని పంచే జీవన విధానం, ప్రకృతిని గౌరవించే సంస్కృతి మళ్లీ రావాలి.

భారతదేశం ఒకప్పుడు ప్రపంచానికి ఆరోగ్య మార్గాన్ని చూపిన దేశం. ఇప్పుడు మళ్ళీ అదే గొప్పతనాన్ని సాధించాలంటే, మన పూర్వీకుల జీవన విధానాన్ని పునరుద్ధరించాలి. మన వంటింటి మణిహారం తిరిగి వెలుగుదీయాలి. బ్లూ జోన్ మాదిరిగా, మనం కూడా ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం బాట వేయాలి. ఆరోగ్యమే నిజమైన ఐశ్వర్యం, అది ఉన్నప్పుడే మన కుటుంబం, సమాజం, దేశం బలంగా నిలుస్తుంది. అలాంటి ఆరోగ్య భారతాన్ని నిర్మిద్దాం. ఇప్పుడు కాదు అంటే ఎప్పుడూ కాదు!



భాగన్నగారి రవీందర్ రెడ్డి
ఎం.ఏ జర్నలిజం

# సన్నబియ్యం పథకం పేదోళ్ళకు వరం

* **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాణ రావు**



జయశంకర్ భూపాల్ పల్లి ఏప్రిల్ 08 (సమయం న్యూస్) : ధనవంతులు తినే బియ్యమే పేదవాళ్ళు తినాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా ఆహార భద్రత కార్డు దారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మంగళవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కారల్ మార్క్స కాలనీలో లంబాడా సామాజిక వర్గానికి చెందిన భానోతు మౌనిక కిషన్ నాయక్ ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యం భోజనాన్ని వారి కుటుంబ సభ్యులు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భోజనం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ అద్దె ఇంట్లో నివసిస్తూ ఆటో, కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఉగాదిన ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీతో ఇలాంటి పేదవారికి ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. సన్నబియ్యంతో భోజనం సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. పేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ఆహార భద్రతా కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. సన్నబియ్యం పంపిణీతో పేదవారి కళ్ళలో ఆనందాన్ని స్వయంగా చూశానని ఎమ్మెల్యే అన్నారు. సన్నబియ్యం లబ్దిదారుని కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, సంతృప్తి ఇచ్చిందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. భోజన అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మౌనిక. కిషన్ కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం కిషన్ కుటుంబ సభ్యుల యోగక్షేమాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని చౌక ధరల దుకాణాలకు సన్నబియ్యం స్టాకు చేరినట్లు తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర సమరయోధుల జయంతులు చేసుకోవడం అభినందనీయం

**: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

కాప్రా, సమయం ప్రతినిధి: స్వాతంత్ర సమరయోధుల జయంతులు, వర్ధంతులు జరుపుకోవడం అభినందనీయమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వినాయక నగర్ డివిజన్ కు చెందిన అరుణ్ జ్యోతి యూత్ అసోసియేషన్ సభ్యులు గత 35 సంవత్సరాలుగా అంబేద్కర్ గుట్టపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతులు వర్ధంతులు ఘనంగా నిర్వహిస్తుండడం సంతోషకరమని తెలిపారు. అందుకుగాను మంగళవారం అసోసియేషన్ సభ్యులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వారికి దళిత రత్న అవార్డులను అందజేసి ఘనంగా సన్మానించారు. అవార్డులు అందుకున్న వారిలో వెంకటేశ్వర్లు, పాకాల అశోక్, అరుణ్ జ్యోతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జే బాల నరసింహ, ప్రధాన కార్యదర్శి అల్లూరి సాయి, మెంబర్లు పోచయ్య,నరసింహ, జె నరసింహ తదితరులను ఘనంగా సన్మానించారు.



## తెలంగాణ భవన్ లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్ పేట,ఏప్రిల్ 8, సమయం న్యూస్: ఈరోజు తెలంగాణ భవన్ లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాల్గొన్న ఈ సమావేశానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గారి అధ్యక్షత వహించారు .ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కి సంబంధించిన దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణ రావు, ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్ , ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, వాణి దేవి, శంబీపూర్ రాజు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## అంబర్ పేట డివిజన్ దుర్గా నగర్ లో పర్యటించిన కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్

అంబర్ పేట,ఏప్రిల్ 8, సమయం న్యూస్: అంబర్ పెట్ డివిజన్ దుర్గ నగర్ లో పర్యటించిన కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలతో కలిసి దుర్గ నగర్ లో పర్యటించి లోప్రెషర్ తో మంచినీరు సరఫరా అవుతుండడం వల్ల, స్థానిక బస్తీ ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారని,వేసవి కాలం కావున మంచినీరు లో ప్రెషర్ లేకుండా చూడాలని,ప్రజలకు తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సిబ్బందికి తెలియజేశారు. మరియు ప్రేమ్ నగర్ లో కచ్చా మోరీ నాలాలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని సంబంధిత సిబ్బందిచే తొలగింప చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఏఈ శ్రీగంద్ ,వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంతోష్ చారి, లక్ష్మీ,బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



బంజారాహిల్స్ డివిజన్‌లోని ఎన్‌బీటీ నగర్‌లో మహిళల కోసం నిర్మిస్తున్న మహిళా భవన్ నిర్మాణ పనులను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గారు స్వయంగా పరిశీలించారు. ఈ అద్భుతమైన సౌకర్యం నెల రోజుల్లో పూర్తి చేసి, మహిళల సేవకు అందుబాటులోకి తీసుకురావాలని మేయర్ గారు కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ మహిళా భవనం ఆవిష్కృతమైతే, మహిళలకు అనేక విధాలుగా శ్రేయస్కరమై, వారి జీవితాలను సుసంపన్నం చేసే ఒక అద్భుతమైన ఆశ్రయంగా నిలుస్తుంది అని మేయర్ తెలిపారు.

# డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో ప్రకృతిని నాశనం చెయ్యొద్దు

గుమ్మడిదల, ఏప్రిల్ 8 (సమయం న్యూస్): సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి, ప్యారానగర్ లో ఏర్పాటవుతున్న డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం నాటికి రిలే నిరాహారదీక్షలు 63వ రోజుకు చేరుకున్నాయి. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డంపింగ్ యార్డును శాశ్వతంగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 63 రోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్న ప్రభు త్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రిలే నిరాహార దీక్షలో



గుమ్మడిదల గ్రామస్తులు ఆనంద్, సత్యనారాయణ, శంకర్ రావు, ఏవీ రమణ, సీతారాం లు పాల్గొని సంఘీభావం తెలిపారు. దీక్షలో మండల జేఏసి సభ్యులు చిమ్ముల నరసింహ రెడ్డి, అమ్మగారి సదానందరెడ్డి, లలిత, రమణరెడ్డి, బిక్షపతి రెడ్డి, సూర్యనారాయణ, మంద భాస్కర్ రెడ్డి, వాసుదేవరెడ్డి, సంజీవరెడ్డి, రవీందర్ రెడ్డి, ఆంజనేయులు, నల్తూరు యాదగిరి, కుంతి మల్లేశ, ఆయుబ్, బీరప్ప, యాదగిరి, ఉషన్న, సాయి, జేఏసీ నాయకులు తదీతరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు శిక్షణలు సద్వినియోగం చేసుకోవాలి

* **తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి**
* **కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
* **విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేసిన కలెక్టర్**



కరీంనగర్ ఏప్రిల్ 8, సమయం న్యూస్ : జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వివిధ ప్రైవేట్ విద్యా సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇస్తున్న శిక్షణలను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అల్ఫోర్స్ విద్యాసంస్థ సహకారంతో వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒలంపియాడ్ లో శిక్షణ ఇప్పించారు. ఈ పరీక్ష రాసి మెరిట్ సాధించిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రదానోత్సవ కార్యక్రమం కలెక్టరేట్ ఆడిటోరియం లో మంగళవారం జరిగింది. ఒలంపియాడ్ లో మెరిట్ సాధించిన 16 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చే విధంగా ప్రైవేటు యాజమాన్యాలతో గతంలో ఒప్పందం కుదుర్చుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సైతం అన్ని రంగాల్లోనూ రాణించాలన్న ఆలోచనతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగా అల్ఫోర్స్ విద్యాసంస్థ 400 మంది ప్రభుత్వ విద్యార్థులకు ఒలంపియాడ్ లో శిక్షణను ఇచ్చిందని తెలిపారు. వీరిలో 80 మంది మెరిట్ సాధించగా 16 మందికి మెడల్స్ వచ్చాయని తెలిపారు. మెరిట్ సాధించిన 80 మంది విద్యార్థులకు ఈనెల 24 నుండి మరో దఫా శిక్షణ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం సంతృప్తినిస్తోందని అన్నారు. అవకాశం, వేదిక ఇస్తే ప్రభుత్వ పాఠశాలల్లోని ఎంతోమంది పిల్లలు విజయం సాధిస్తారని నిరూపిత మైందని అన్నారు. ఈ వేసవిలో చేపట్టబోయే మరిన్ని శిక్షణ కార్యక్రమాలకు విద్యార్థులు హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించి శిక్షణకు పంపించా లని, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో టాలెంట్ ఉందని అన్నారు. వారికి అవకా శాలు ఇచ్చి ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థి దశ నుండే వివిధ పోటీ పరీక్షలకు హాజరవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత విద్యపై అవగాహన వస్తుందని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యార్థులకు ఎప్పుడూ చేయూతనిస్తామని అన్నారు. రానున్న ఐదేళ్లలో మరిన్ని శిక్షణలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంచి అవకాశాలు వచ్చేలా చూస్తామని తెలిపారు. ఒలంపియార్డులో మెరిట్ సాధించిన 80 మందికి ఈనెల 23 నుండి వచ్చే నెల 11 వరకు మరో శిక్షణ ఇవ్వనున్నామని అన్నారు. శిక్షణకు అయ్యే ఖర్చు అంతా తామే భరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి చాడ జైపాల్ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, భవిత కేంద్రాల కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

* **"పోషణ పక్షం" విజయవంతం చేయాలి**
* **ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి**
* **కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

పోషకాహార ప్రాముఖ్యతపై ఈనెల 22 వరకు నిర్వహించనున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాల నిర్వహణపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు, వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. పోషకాహారం ప్రాముఖ్యతపై విద్యార్థులకు క్విజ్, రంగోలి, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని తెలిపారు. యూనిసెఫ్ సహకారంతో పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకం వల్ల అనర్థాలపై అవగాహన కల్పించాలని అన్నారు. హెల్త్, యోగ క్యాంపులు ఏర్పాటు చేయాలని, బరువు తక్కువగా ఉన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. అవసరమైతే ఆ పిల్లలను ఎన్.ఆర్.సికి రెఫర్ చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని, పోషకాహార వంటల పోటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ గర్భిణిగా ఉన్నప్పటినుండి శిశువు జన్మించిన తర్వాత గల వెయ్యి రోజుల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని అన్నారు. పోషణ పక్షం కార్యక్రమాలను ప్రతిరోజు ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. గృహ సందర్శనల ద్వారా పోషకాహార ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని తెలిపారు. అనంతరం పోషణ పక్షం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, మెప్మా పీడీ వేణుమాధవ్, డిటిడిఓ పవన్ కుమార్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, బీసీ వెల్ఫేర్ అధికారి అనిల్ ప్రకాష్ పాల్గొన్నారు.

## తర్లపాడు లో సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో
# సహా పంక్తి భోజనం చేసినా జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్



ఖానాపూర్ ఏప్రిల్08(సమయం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యం ద్వారా నిరుపేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం ఖానాపూర్ మండలం తర్లపాడు గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులు పల్లెర్ల సుజాత, రాజేశ్వర్ దంపతుల ఇంట్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కుటుంబ సభ్యులతో కలెక్టర్ ముచటిస్తూ, వృత్తి, వారి పిల్లల చదువుకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలిచి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలందరికీ నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్న సదుద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. పల్లెర్ల సుజాత, రాజేశ్వర్ ఇంట్లో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో తయారుచేసిన ఆహారాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి తినడం ఆనందాన్ని కలిగించింది



అన్నారు. సన్నబియ్యం నాణ్యత, రుచికి సంబంధించిన వివరాలను పలువురు లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలెవరు ప్రభుత్వం పంపిణీ చేసిన నాణ్యమైన బియ్యాన్ని దళారులకు అమ్మవద్దని సూచించారు. రేషన్ బియ్యం తినడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. అర్హులైన గ్రామస్తులంతా ప్రభుత్వం అందిస్తున్న పథకాలన్నింటికీ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఎంపీడీవో కార్యాలయంలో తమ దరఖాస్తులు సమర్పించాలన్నారు. మహిళా సంఘాల సభ్యులు రుణాలు పొంది స్వయం ఉపాధిని పొందాలన్నారు. ఇండ్లు లేని నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామన్నారు. సన్నబియ్యం లబ్ధిదారులు మాట్లాడుతూ, తమ ఇంటికి కలెక్టర్, అధికారులు భోజనానికి రావడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా కలెక్టర్ కు, కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఎస్సీ కాలనీలో పర్యటించిన కలెక్టర్ కాలని వాసుల సౌకర్యాలను, వారికి ఉన్న సమస్యల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యల వివరాలను కాలనీవాసులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరిస్తామని కాలనీ వాసులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, ఖానాపూర్ తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో సునీత, ఎంపీఓ రత్నాకర్, పంచాయతీ కార్యదర్శి రాజ్వనా, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని పరిరక్షించడమే ధ్యేయంగా "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" కార్యక్రమం



బోధన్, 8 ఏప్రిల్, సమయం న్యూస్ : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని, రాజ్యాంగాన్ని పరిరక్షించడమే ధ్యేయంగా "జై బాపు, జై భీం, జై సంవిధాన్" కాంగ్రెస్ నాయకులచే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అందులో భాగంగా బోధన్ పట్టణంలోని 18వ వార్డ్ అంబేద్కర్ కాలనీ లో మంగళవారం రోజున పట్టణ అధ్యక్షుడు పాషా మోహినిద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికాంత్ చారి, వార్డ్ ఇంచార్జ్ ప్రమోద్ చిన్న ఆధ్వర్యంలో గాంధీ, అంబేద్కర్, చిత్ర పటాలకు పూలమాలలు వేసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసేది కాంగ్రెస్ పార్టీనే అని, కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న ఈ రాజ్యాంగ మార్పు వల్ల దేశ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ప్రభుత్వం నుండి ప్రజలకు అందాల్సిన ఫలాలను ఈ రాజ్యాంగ సవరణ ద్వారా కోల్పోవాల్సి వస్తుందని, అందుకని మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ప్రజలందరిపై ఉందని, బిజెపి చేస్తున్న మోసాల గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించే విధంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ ప్రతినిధి రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య, అంకు దామోదర్ రెడ్డి, రాములు, మహేష్, లక్ష్మణ్, సంజు, సాయిబాబా, సాయిరెడ్డి, ఖలిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాములోరి జాతర ఘనంగా నిర్వహిద్దాం

గజ్వేల్ మార్చి 8 : గజ్వేల్ పట్టణంలోని శ్రీరామ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు పటిష్ట మైన ఏర్పాట్లు చేయనున్నట్లు ఉత్సవ సన్నాహక కమిటీ తెలిపింది. ఈ మేరకు మంగళవారం సీతారామ ఉమామహేశ్వర ఆలయ బ్రహ్మోత్స వాల కమిటీ సమావేశం అయింది. ఉత్సవాల్లో భాగంగా కల్యాణోత్సవం రథోత్సవం నిత్యాన్నదానం లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టడానికి నిర్ణయించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాల్వ శ్రీధర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు ఎన్సీ రాజమౌళి, గాడి పల్లి భాస్కర్, వేద పండితులు రాజశేఖర్ శర్మ, ఆలయ వంశపారంపర్య అర్చకులు శ్రీనివాసచార్యులు, మటం శివకుమార్ నంద బాలశర్మ, సన్నాహక కమిటీ సభ్యులు నర్సింగరావు, కొమురవెల్లి శంకరయ్య, బొగ్గుల సురేష్, కొన్ని రాజిరెడ్డి, నేతి చిన్న శ్రీనివాస్, జంగం రమేష్, బాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వీర హనుమాన్ విజయాత్ర
# ప్రశాంతంగా జరుపుకోవాలని. బోధన్ ఏసిపి పిలుపు



బోధన్. 80425 సమయం న్యూస్ ; హనుమాన్ జయంతి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని బోధన్ ఎసిపి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్లో ప్రాగణంలో శాంతి కమిటీ మీటింగ్ జరిపి ఈనెల 12వ తారీకు సాయంత్రం నిర్వహించనున్న వీర హనుమాన్ విజయాత్ర పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ పరిమితికి మించి శబ్దంతో కూడిన డీజేలు వాడకూడదని స్పష్టం చేశారు. ప్రజలు పోల్సుకు సహకరించి పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు మూడు రోజులపాటు బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవార్చన సంఘటన జరగకుండా జాగ్రత్తగా తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ వెంకటనారాయణ, రూరల్ సీఐ విజయబాబు, ఎస్ఐలు భాస్కరాచారి మచ్చేంద్ర రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ గందేడ్ శంకర్ అర్చికలు ప్రవీణ్ మహారాజ్ విశ్వ హిందూ పరిషత్ నాయకులు కోటేశ్వరరావు, చిన్నాకృష్ణ మాలధారణ స్వాముల, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## అనాథాల సేవలో విఎఫ్ఓ ఫౌండేషన్ టీమ్

అంబర్ పేట, ఏప్రిల్ 8, సమయం న్యూస్: అంబర్ పేట కు చెందిన నాయి బ్రాహ్మణ యువకులు ఒక అసోసియేషన్ గా ఏర్పడి ప్రతి మంగళవారం అనాథ పిల్లలకు హెయిర్ కటింగ్ చేస్తున్నారు. అందులో భాగంగా ఈరోజు యాప్రాల్ బాయ్స్ అనాథాశ్రమం లో ఉన్న చిన్నారులకు ఉచితంగా హెయిర్ కటింగ్ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అంబర్ పేట కొండూరు శ్రీకాంత్ నాయీ ,బేగంపేట రాజు, శంకర్, పరుశురాం,లకు ఆశ్రమ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం



జిన్నారం, ఏప్రిల్ 8 (సమయం న్యూస్): సంగారెడ్డి జిల్లా ఐడీఏ బొల్లారం మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంగీలాల్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమాన్ని బొల్లారం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కోలను రోజా బాల్ రెడ్డి, సీఐ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథులు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు, విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని సూచించారు. స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లను అందజేశారు. విద్యార్థులందరికీ మెమొంటోలను అందజేశారు. క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ శారద, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 29 మంది లబ్ధిదారులకు 1 కోటి 50 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

బోధన్, 8 ఏప్రిల్, సమయం న్యూస్ : బోధన్ పట్టణంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం రోజున అర్హులైన 29 మందికి మెత్తం 1 కోటి 50 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంను చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా మోహినిద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికాంత్ చారి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య, అంకు దామోదర్ రెడ్డి, ప్రమోద్ చిన్న, రాములు, మహేష్, లక్ష్మణ్, సంజు, సాయిబాబా, సాయిరెడ్డి, కలీం తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు పీఎం సూర్య ఘర్ పథకం పై అవగాహన కల్పించాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **సోలార్ ప్యానల్స్ ఏర్పాటు ద్వారా ఉచిత విద్యుత్ సరఫరా**
- **కిలో వాట్ కు 30 వేలు , 2 కేడబ్ల్యూ కు 60 వేలు, 3 కేడబ్ల్యూ కు 78 వేల సబ్సిడీ**
- **సోలార్ విద్యుత్ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**





పెద్దపల్లి, ఏప్రిల్ 08: సమయం న్యూస్ : పెద్దపల్లి జిల్లాలోని ప్రజలకు పీఎం సూర్య ఘర్ పథకం పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సోలార్ విద్యుత్ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణ రెడ్కో ద్వారా పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బీజ్లి యోజన పథకం అమలు చేస్తున్నామని, ఈ పథకం క్రింద ప్రజలు స్వచ్ఛందంగా ఇంటి పై రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని అన్నారు. ఇంటి పై 2 కిలో వాట్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే 150 యూనిట్ల వరకు, 3 కిలో వాట్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే 300 యూనిట్ల వరకు ప్రతి నెలా ఉచితంగా విద్యుత్ పొందవచ్చని అన్నారు. ఇంటి పై ఏర్పాటు చేసుకునే రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ కు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని, కిలో వాట్ కు 30 వేలు , 2 కే.డబ్ల్యూ కు 60 వేలు, 3 కే.డబ్ల్యూ కు 78 వేల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రభుత్వం రెడ్కో ద్వారా అందించే వివిధ సబ్సిడీలను వివిధ శాఖల అధికారుల ద్వారా సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సోలార్ ప్లాంట్ ను మన ఇంటి పై ఏర్పాటు చేసుకోవడం ద్వారా మనకు ఉచిత విద్యుత్ అందుతుందని, మన అవసరాలకు మించి అధికంగా విద్యుత్ ఉత్పత్తి చేసే సమయంలో గ్రిడ్ కు విక్రయించడం ద్వారా మనకు ఆదాయం కూడా లభిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, డి ఆర్ డి ఓ కాలిందిని, ఎల్.డి.ఎం. వెంకటేష్,సంబంధిత అధికారులు, విద్యుత్ శాఖ ఏఈ సురేష్, తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదుధారుని యొక్క పాత మీటర్‌లో కనిపించే నష్టాన్ని వెల్లడించకుండా ఉండేందుకు మరియు జరిమానా విధించకుండా ఉండడానికి అధికారిక అనుకూలతను చూపినందుకు ఆతని నుండి రూ.20,000/- లంచం తీసుకుంటూ ఉండగా తెలంగాణ అనిశా అధికారుల చేతికి చిక్కిన హైదరాబాద్‌లోని మంగళ్‌హాట్ డివిజన్ తె.రా.వి.స.సం.లోని , గ్రేడ్ -IV, ఆర్టిసాన్ - అబ్దుల్ రెహమాన్.

"ఎవరైనా లంచం అడిగితే 1064 (టోల్ ఫ్రీ) నెంబర్ కి డయల్ చేయండి."

**తన వ్యక్తిగత సహాయకుడు అల్లాడ శ్రీను సోదరులు దివంగత అల్లాడ అప్పల స్వామి స్వగృహంలో శుభకార్యానికి హాజరైన పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ. వారితో పాటుగా తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ పాల్గొన్నారు.**





## అస్వస్థతకు గురైన శంకర్ నాయక్ కు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పరామర్శ..!

మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ను మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ పరామర్శించారు. హనుమకొండలో ఉన్న శంకర్ నాయక్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. అక్కడే రోహిణి హాస్పిటల్ లో వైద్య చికిత్స తీసుకుంటున్నారు, ఆయనను పరామర్శించిన సత్యవతి రాథోడ్ శంకర్ నాయక్ ఆరోగ్యం గురించి వాకబు చేశారు. చికిత్స పొందిన తర్వాత తాను ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నానని సత్యవతి రాథోడ్ కు శంకర్ నాయక్ చెప్పారు. తగినంత విశ్రాంతి తీసుకుని మళ్లీ కార్యక్షేత్రంలోకి రావాలని శంకర్ ను సత్యవతి రాథోడ్ కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సీత మహాలక్ష్మి, మాజీ ఓ డి సి ఎం ఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, మహబూబాబాద్ మండల బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లూనావత్ అశోక్ నాయక్, మండల బి.ఆర్.ఎస్ వైస్ ప్రెసిడెంట్ గంధము ఉప్పలయ్య, మహబూబాబాద్ నియోజకవర్గ తాజా మాజీ సర్పంచులు బొబ్బ వెంకటరెడ్డి (మాదాపురం), హరి నీలవేణి నాయక్ (బలరాం తండా), రామచంద్రనాయక్,కిషన్ నాయక్ (శితుల తండా), పంజాల సాయిలు (జంగిల్ గొండ) తదితరులున్నారు.




## బెట్టింగ్‌లకు పాల్పడిన,ప్రోత్సహించిన కఠినంగా వ్యహరిస్తాం

* **వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**
* **ఎవరైన క్రికెట్, ఇతరత్ర బెట్టింగ్‌లకు పాల్పడిన ప్రోత్సహించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్**

హనుమకొండ ఎప్రిల్ 08 (సమయం న్యూస్) . వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యువత బెట్టింగ్‌లపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఇటీవల కాలంగా రాష్ట్రంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో యువత అధికంగా క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల మోజులో పడిలో వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పుల పాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి సాధించడంతో ప్రతి ఒక్కరికి ఇంటర్ అందుబాటులోకి రావడంతో పాటు, సోషల్ మీడియా సైతం యువతకు మరింత చేరువ అయింది. తద్వారా మోసగాళ్ళ మోసపూరితమైన ప్రకటనలు, సందేశాలకు యువత ఆకర్షితులై సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ పాటు, ఇతరత్రా బెట్టింగ్‌ల వైపు యువత తొంగిచూడమే కాకుండా ఇంటి సభ్యులకు తెలియకుండా వీటిల్లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా పూర్తి గా నష్టపోవడంతో పాటు కొన్ని సందర్భాల్లో యువత బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ బెట్టింగ్ భూతాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత మనందరిపై వుందని. ముఖ్యంగా ప్రస్తుతం దేశంలో ఐపిల్ సిజన్ ప్రారంభం అయింది. ఇది దృష్టిలో వుంచుకోని తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై నిఘా పెట్టాలని, ముఖ్యంగా వారు క్రికెట్ మ్యాచ్‌లు ప్రసారం అయ్యే సమయాల్లో వారి ప్రవర్తతో పాటు, వారు సెల్‌ఫోన్లలో మాట్లాడే సంభాషణపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ సూచించారు. అలాగే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బెట్టింగ్‌లను కట్టడి చేసేందుకు గాను పెద్దఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందుకోసం ప్రస్తుతం పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోవడంతో పాటు, టాస్క్‌ఫోర్స్‌తో పాటు ఇతర ప్రత్యేక బృందాలను వినియోగించుకొవడం జరుగుతోందని. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ సిజన్ ప్రారంభమయ్యే నాటి నుండి ఇప్పటి వరకు మొత్తం నాలుగు నాలుగు కేసుల్లో తొమ్మిడి మందిని అరెస్టు చేయడంతో వీరి బ్యాంక్ ఖాతాల్లో సూమారు 42లక్షల 68వేల మూడు వందల రూపాయల వరకు లావా దేవీలు జరిగినట్లుగా పోలీసులు గుర్తించారు. ప్రధానంగా క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంలో వరంగల్ పోలీస్ కమిషనరెట్ పోలీసులు తొలిసారిగా క్రికెట్ బెట్టింగ్ బుకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడకు చెందిన వీరమణికుమార్‌ను అరెస్టు చేయడం జరిగింది. ఈ నిందితుడి బ్యాంక్ ఖాతాల్లో సుమారు మూడున్నర కోట్ల రూపాయల సంబంధించిన లావా దేవీలు జరిగినట్లుగా పోలీసులు గుర్తించడం జరిగిందని. ఇకపై ఎవరైన బెట్టింగ్‌లను పాల్పడిన, పోత్సహించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎవరైన బెట్టింగ్‌లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పోలీసు కమిషనర్ వెల్లడిరచారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు
# చేపట్టేలా లబ్దిదారులను ప్రోత్సహించాలి

* **కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



నిజామాబాద్, ఏప్రిల్ 08 :(సమయం న్యూస్). ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. ఇల్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు ప్రారంభించేలా తగిన తోడ్పాటును అందించాలన్నారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. సిరికొండ మండలం చిన్నవాల్గోట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలన జరిపారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని కలెక్టర్ ఆరా తీశారు. లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా, వాటిని సకాలంలో పూర్తి చేసుకునేలా కృషి చేయాలని సూచించారు. గ్రామ సభల ద్వారా అర్హులైన వారిని లబ్ధిదారులు గుర్తిస్తూ, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంకనూ అర్హులైన వారు ఎవరైనా తప్పిపోయే ఉంటే, అలాంటి వారిని గుర్తించి మంజూరీ పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ కారణాల వల్ల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్ధిదారులను కలిసి, వారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, స్థానిక అధికారులు ఉన్నారు.

## జిహెచ్ఎంసి కి అత్యధికంగా
# నిధులు మంజూరు చేసిన ప్రజా పాలన ప్రభుత్వం

* **ఒక్క ఏడాదిలో రూ.2752 కోట్లు విడుదల**
* **జిహెచ్ఎంసి అభివృద్ధికి ప్రజా పాలన ప్రభుత్వం కట్టుబడి ఉంది**
* **గత ప్రభుత్వం పదేళ్లలో విడుదల చేసిన నిధులు రూ.3652 కోట్లు మాత్రమే**
* **నిధుల మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి..**

హైదరాబాద్, ఏప్రిల్ 08: జిహెచ్ఎంసి కి నిధుల కేటాయింపులో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకమైన రికార్డు నమోదు చేసిందని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 202425 ఆర్థిక సంవత్సరంలో జిహెచ్ఎంసి కి సుమారుగా రూ.6045 కోట్లు కేటాయించగా, ఇప్పటి వరకు రూ.2752 కోట్ల నిధులను విడుదల చేసిందని తెలిపారు. అందులో బడ్జెట్ లో కేటాయించిన రూ.2,965.61 కోట్లలో రూ.1552.52 కోట్లు విడుదల చేయగా, స్టాంప్ డ్యూటీ అమౌంట్ రూ.1150 కోట్లు, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్ రూ.49.36 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం జీహెచ్ఎంసీకి పది సంవత్సరాల కాలంలో (2014 2023) కేవలం రూ.3652 కోట్ల నిధులు విడుదల చేసిందని, అందులో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ గ్రాంట్ రూ.1415.39కోట్లు కాగా, స్టాంప్ డ్యూటీ రూ.1776.53 కోట్లు, కేటాయించిన బడ్జెట్లో రూ.460.79 కోట్ల నిధులు మాత్రమే విడుదల చేసిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం జిహెచ్ఎంసి కి 10 సంవత్సరాలలో ఇచ్చిన మొత్తం కంటే ప్రస్తుత ప్రభుత్వం ఒక్క సంవత్సరంలోనే ఎక్కువ నిధులు విడుదల చేయడం జిహెచ్ఎంసి అభివృద్ధికి కీలకమైన సంకేతంగా చెప్పవచ్చన్నారు. నిధుల కేటాయింపు, విడుదల నగర మౌలిక వసతుల అభివృద్ధికి, ట్రాఫిక్ నియంత్రణ పనులకు, వివిధ ప్రాజెక్టులకు, నగర శుభ్రతకు, ప్రజల భద్రతకు ఘనీయంగా తోడ్పడతాయని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. ప్రజాపాలన రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ సిటీగా అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు కేటాయించడం ఇందుకు నిదర్శనమని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. నగరాభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి మేయర్ నగర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చురుగ్గా సాగాలి

* **హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ ఎప్రిల్ 08(సమయం న్యూస్): ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు చురుగ్గా సాగేలా చూసు కోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం పెంబర్తి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తయ్యేలా చూసుకోవాలన్నారు. నిర్మాణ పనులకు సంబంధించి దశల వారీగా లబ్ధిదారులకు చెల్లింపులు అవుతాయి కనుక నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తయిన ఇండ్లకు సంబంధించి బిల్లుల చెల్లింపునకు రికార్డులు సమర్పించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం ఇదే గ్రామంలోని రేషన్ షాప్ ను కలెక్టర్ సందర్శించారు. ఇప్పటి వరకు ఎంత మందికి సన్న బియ్యం పంపిణీ జరిగిందని, ఇంకా ఎంత మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయాల్సి ఉందని సదరు డీలర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి లబ్ధిదారుకు సన్న బియ్యం పంపిణీ అందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి రవీందర్,స్థానిక తహసిల్దార్ చల్లా ప్రసాద్, ఇంచార్జి ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# పంట కోత ను క్షేత్ర స్తాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ ఏప్రిల్08 (సమయం న్యూస్) : పంట కోత ప్రయోగాలతో దిగుబడి అంచనా ను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా. మంగళవారం తలమడుగు మండలం ఖోడద్ గ్రామ రైతు పొలం లో జొన్న పంట కోతను క్షేత్ర స్థాయి లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. ఈ సందర్భంగా జొన్న పంట కోస్తున్న తీరును స్వయంగా దగ్గరుండి పరిశీలించారు . కోసిన జొన్న కంకులు ఎన్ని కిలోలు ఉన్నాయో తూకం వేసి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట కోత ప్రయోగాలతో దిగుబడి అంచనా వేయడం జరుగుతుందని, జిల్లాలో రైతులు ఎక్కువగా జొన్న పంట ను వేయడం జరిగిందనీ, ఎకరానికి ఎన్ని కిలోలు పంట వస్తుందన్న అంచనాలను ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని అన్నారు. పంట కోత ప్రయోగం (Crop Cutting Experi ment CCE) అనేది, ఒక గ్రామం లేదా ప్రాంతంలో పంట దిగుబడిని అంచనా వేయడానికి ఉపయోగించే ఒక పద్ధతి. ఇది పంట దిగుబడిని లెక్కించేందుకు ఒక ప్రామాణికమైన విశ్వసనీయమైన పద్ధతిగా పరిగణించబడుతుంది. పంట దిగుబడిని అంచనా వేయడానికి. పంటల బీమా, పంటల ఉత్పత్తి, ఆహార భద్రత వంటి విషయాలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి ఉపయోగపడే సమాచారాన్ని అందించడానికి, జాతీయ స్థాయిలో పంట దిగుబడిని అంచనా వేయడానికి ఉపయోగపడుతుందని, పంట పండిన పొలంలో ఒక నిర్దిష్ట ప్రాంతం (సాధారణంగా 1 చదరపు మీటర్)ను ఎన్నుకోవడం. ఆ ప్రాంతంలోని పంటను కోసి, దాని బరువును , దిగుబడిని కొలవడం ఈ సమాచారాన్ని ఉపయోగించి, ఆ ప్రాంతంలోని మొత్తం పంట దిగుబడిని అంచనా వేయడం జరుగుతుందని తెలిపారు. పంట కోత ప్రయోగం ద్వారా లభించే ప్రయోజనాలు: పంటల దిగుబడిని ఖచ్చితంగా అంచనా వేయడానికి ఉపయోగపడుతుంది. పంటల బీమా , ఇతర వ్యవసాయ కార్యక్రమాల ప్లానింగ్ కి ఉపయోగపడుతుంది. పంటల దిగుబడిని పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి సహాయపడుతుంది.



**ప్రధాన సూచనలు:**

* **పంట కోత ప్రయోగాలు పారదర్శకంగా నిర్వహించాలి.**

పంట కోత ప్రయోగాల ద్వారా సేకరించిన సమాచారాన్ని ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని, సుమారు లక్ష ఎకరాల లో జొన్న పంట ను వేయడం జరిగిందనీ, త్వరలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ రాజ్ మోహన్, cpo వెంకట రమణ, ఎంపిడిఓ, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు ఉన్నారు .

